లోక నర్సవ్వ ద్వాదశ దినకర్మ

● నర్సవ్వ చిత్రపటానికి నివాళులర్పించిన కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్

కోరుట్ల ,వుదయం :

కథలాపూర్ మండల కేంద్రంలో మాజీ మార్క్ పెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తల్లి లోక నర్సవ్వ దశదినకర్మ కార్యక మంలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు అసభ్యము ఆరోపణలు మానుకోవాలి

నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తా... ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల,,వుదయం :

జగిత్యాల పట్టణ మోతే రోడ్డు లో గల పార్టీ కార్యాల యంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని జగిత్యాల నియోజకవర్గ అభివృ ద్ధికి నిధులు కోసం కలవగా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు అసత్య ఆరోపణలు చేసి కార్యకర్తలను రెచ్చగొట్టి నా ఇల్లు హాస్పిటల్ పై దాడి చేయించారు పూర్వకంగా నాపై జిల్లా అధ్యక్షునిగా కనీసం నా వివరణ కూడా కోరలేదు ఉద్దేశ పూర్వకంగా నాపై ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ వారి ఇంటి పార్టీ అయినట్టు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారు ప్రభుత్వంతో కలసి జగిత్యాల అభివృద్ధి కోసం పని చేస్తున్నజగిత్యాల అభివృద్ధిని ని ప్రజలు గమనిస్తున్నారు ఎవరు ఎలాంటి ఆరోపణలు చేసినా ప్రజలు గమనిస్తారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డబల్ బెడ్ రూం ఇండ్ల పరిస్థితి ప్రశ్నా ర్థకంగా మారింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలి శాకనే 34 కోట్లు మంజూరు అయ్యాయి జగిత్యాల రాయికల్ పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యా లకు వచ్చాయి నరికేస్తా... చంపేస్తా... అంటే అది రాజ్యాంగమా... ప్రజలు అభివృద్ధిని కోరుకుంటారు హత్య రాజకీయాలు కాదు... రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ లో కూడా నరికేస్తా అనే పదం లేదు.సీనియర్ నాయకులు గా ఉండి హింస ను ప్రోత్సహించరాదు ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలని ప్రెస్ మీట్ పెట్టుడు కాదు పనులు కావాలి బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు 1996 లో ఇండిపెండెంట్ తర్వాత అర్టిసి జోనల్ జడ్పీటీసీ గా టీడీపీ నుండి పని చేశారు.అప్పుడు ఏండ్లు జెండా మోశారని అన్నారు కోరుట్ల కు ఇంజనీరింగ్ కాలేజీ వస్తె హైదరాబాద్ కు తరలించారు నడుమంత్రపు సిరి తో అహంతో మాట్లాడడం పనికి రాదన్నారు ముత్యం పెట్ షుగర్ ఫ్యాక్టరీ మీ హయంలో అమ్మారు ఇప్పుడు అది కూడా మూత పడింది కాంట్రాక్టర్ గా పని చేశారు కదా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోరుట్ల లో ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు ఇంజనీరింగ్ కాలేజీ లు ఫాం హౌస్ లు మాత్రం నిర్మించుకున్నారు ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ కి ఓటు వేస్తే కేసీఆర్ సస్పెండ్ చేసిన చరిత్ర అందరికీ తెలుసునని తనను విమర్శించే ముందు నీ తప్పులు తెలుసుకో అని అన్నారు సీనియర్ కాంగ్రెస్ నాయకుని హయంలో నూకపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల కు 2009 నుండి 14 వరకు స్థల సేకరణ నిర్మాణం చేశారు కాంగ్రెస్ హయాంలో ఎందుకు ఇండ్ల నిర్మాణం సీనియర్ నాయకులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు సీనియర్ నాయకులు ఎన్ని నెలలు జెండా మోస్తే టీడీపీ టికెట్ వచ్చింది ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచి నాదెండ్ల భాస్కర్ కు మద్దతు ఇచ్చారు ఆ తర్వాతా కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తీసుకున్నారూ అప్పుడు మీరు పార్టీ పురాయించలేదా అని ప్రశ్నించారు రాష్ట్రంలో పార్టీ గెలుపు కోసం గెలుపు గుర్రాలకు టికెట్ ఇవ్వాల్సి వస్తుంది 2014 మున్సిపల్ లో టీడీపీ జెండా మోసిన వారికి ఎన్నికల్లో అప్పుడే వచ్చిన వారికి కాంగ్రెస్ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు కేసీఆర్ ఇతర పార్టీ ల నుండి ఎమ్మెల్యే లను చేర్చుకున్నపుడు ఎమ్మెల్యే గా ఉండి సీనియర్ నాయకులు ఒక్కసారైనా ప్రశ్నించారా అని అన్నారు ఇప్పుడు ఎందుకు లీడర్ ఆఫ్ ది హౌస్ క్యాబినెట్ హోదా భట్టి కి రాలేదు అనాడు ఎందుకు ప్రశ్నించలేదు నేను ప్రభుత్వంతో కలిసి పని చేయటంపై చట్టానికి జవాబు ఇస్తా సీనియర్ నాయకులకు ప్రశ్నించే హక్కు ఏ మాత్రం లేదు నాది స్పీకర్ పరిధిలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉన్న వారికి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ కోలుగురీ దామోదర్ రావు సీనియర్ నాయకులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ అడువాల లక్ష్మణ్ దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ తిరుమలయ్య కూసరి అనిల్ తోట మల్లికార్జున్ పద్మావతి పవన్ బద్దం లత వద్ది శ్రీలత గుర్రం రాము పంబాల రాము బోడ్ల జగదీష్ బిక్షపతి రంగు మహేష్ కోరే గంగమల్లు ఫుర్ఖాన్ ఫారూఖ్ శరత్ రావు అహమ్మద్ జావేద్ నరేందర్ మతీన్ నాయకులు తది తరులు పాల్గొన్నారు

తల్లిదండ్రులను పోషించని

కొడుకులకు కౌన్సిలింగ్

జగిత్యాల ,వుదయం:

కన్న తల్లిదండ్రులను పోషించని కొడు కులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతిని ధులు కౌన్సిలింగ్ చేయడంతో వారు తమ తల్లిదండ్రులను పోషిస్తు బాగోగులు చూసుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసుకెళ్లారు జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయ కౌన్సిలింగ్ కేంద్రానికి ఆదివారం జగిత్యాల మల్యాల ధర్మపురి మండల కేంద్రాలకు చెందిన కొడుకు లను తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు పిలిపించి కౌన్సిలింగ్ చేశారు ఈకార్య క్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం హన్మంత రెడ్డి ప్రకాష్ రావు సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు

భక్తి సేవ సమర్పణకు ప్రత్యేక అన్నపూర్ణ అమావాస్య

అన్న ప్రసాద వితరణ సేవ విజయం...

కోరుట్ల ,వుదయం:

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కార్యక్రమం కోరుట్ల పట్టణ ప్రధాన రహదారి బస్టాండ్ రోడ్డులో గల హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం భక్తుల ఆశీ స్సులతో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవం తంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ సేవా కార్యక్రమం ప్రశాంతమైన వాతావ రణం లో భక్తిశ్రద్ధలతో నిర్వహించబ డింది ఇట్టి కార్యక్రమానికి ముందు స్థానిక హనుమాన్ దేవాలయంలో దేవాలయ ప్రధాన అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్ వైదిక నిర్వహణలో గోపూజ అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సు లతో అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఎవరు ఆకలితో ఉండకూడదు అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృదేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలో సేవాభా వాన్ని మరింత బలపరిచిందని నిర్వా హకులు తెలిపారు ప్రసాదం స్వీకరిం చిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తి యొక్క కార్యక్రమానికి నిజమైన విజయం గా నిలిచిందన్నారు ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానం ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్య త్తులో కూడా నిరంతరంగా ప్రతి అమావాస్య రోజున పట్టణంలో ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని తెలిపారు ఈ పవిత్ర సేవా కార్యక్రమా నికి సహకరించిన దాతలు స్వచ్ఛంద సేవకులు ఆలయ అర్చకులు నిర్వాహ కులు అందరికీ సమితి హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేసింది ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ కార్యదర్శి పాటు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్ కమిటీ సభ్యులు కంఠం సదాశివ్ మంచాల రాజలింగం కట్కం రంజిత్ సరస్వతి దంతుల రమేష్ భాశేటి కిషన్ ఎలిమి బుచ్చన్న గాండ్ల ఆంజనేయులు లింగయ్య ఎంఎన్ మూర్తి దొంతుల రమణయ్య స్వచ్ఛంద సేవకులు పట్టణ ప్రముఖులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు...

మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల జనవరి 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమిష నర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని చికెన్ సెంటర్లు కిరాణా దుకాణాలు టిఫిన్ సెంటర్లను ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ను స్వాధీనపర చుకొని 4600 జరిమానా విధించడం తోపాటు బట్ట సంచుల వాడకంపై అవ గాహన కల్పించారు అలాగే ట్రేడ్ లైసెన్స్ చేయని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసి 5944 ఫీజు కట్టించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ను పూర్తిస్థాయిలో నిషే ధించాలని లేనియెడల భారీ జరిమా నాలు విధించడంతోపాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసు కోవాలని తెలిపారు వ్యాపార కార్యక లాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరుచేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం 2019 చట్టం ప్రకారం జర్మానాలు విధించబడును ఈ కార్య క్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేం ద్రప్రసాద్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ రికార్డ్ అసిస్టెంట్ జగదీష్ జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చలో పార్లమెంట్ ను విజయవంతం చేయండి

కోరుట్ల , వుదయం :

విద్యా హక్కు చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయు లందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పార్లమెంట్ సమావేశాల్లో టెట్ పై చట్ట సవరణ చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గజేందర్ డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక కల్లూర్ రోడ్డు లో గల బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన జగిత్యాల జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయు లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5వ తేదీన ఆల్ ఇండియా ఉపాధ్యాయ సంయుక్త ఉద్యమ కార్యాచరణ సమితి (ఏ ఐ జాక్టో) ఆధ్వర్యంలో తలపెట్టిన చలో పార్లమెంట్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యా యుల పాలిట అశనిపాతం లా మారిన టెట్ పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్య ధోరణితో ఈ తీర్పు వచ్చిందని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఆందోళ నలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టిం చుకోకపోవడం సరికాదన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు మేరకు కేంద్ర ఉత్తర్వులకు అను గుణంగా పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని సిపిఎస్ రద్దు చేయాల న్నారు సిపిఎస్ ఉద్యోగులకు 90 శాతం జిపిఎఫ్ ఏరియర్స్ 30 వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు జిపిఎఫ్ వడ్డీ రేటు నిర్ణయించి పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ బకాయిలు విడుదల చేయాలన్నారు సర్వీస్ రూల్స్ రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీ లతో కూడిన పదోన్నతులు చేపట్టాలని హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సూర్యాపేట జిల్లాలో ప్రమాదంలో మరణించిన ఉపాధ్యా యులకు నివాళులర్పించారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ పాలేపు శివరామకృష్ణ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ రాష్ట్ర ఉపాధ్య క్షులు సీర్ణంచ రవీందర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్ జిల్లా మండల నాయకులు బండి శ్రీనివాస్ తిరుపతి చారి అఖిల్ అహ్మద్ సాయి కుమార్ రత్నం సురేష్ రమేష్ మహేష్ కృష్ణ గంగాధర్ రాజశేఖర్ తిరుపతి రెడ్డి తది తరులు పాల్గొన్నారు

విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ...

కోరుట్ల , (వుదయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల 2026 క్యాలెండర్ డైరీ లను ఆదివారం కోరుట్ల నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు వేరువేరుగా ఆవిష్కరించారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్ ను కల్వకుంట్ల విద్యాసా గర్ రావు ఆవిష్కరించగా డైరీ ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం నుండి విశ్రాంత ఉద్యోగుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశామని తెలిపారు సంఘానికి కావ లసిన స్థలాన్ని నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించామని గుర్తు చేశారు సంఘ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడుతామన్నారు ఈకార్యక్ర మంలో గౌరవాధ్యక్షులు తునికి రాఘవులు సంఘ అధ్యక్షులు సంకె పెల్లి ప్రకాష్ అసోసియేట్ అధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య ప్రధాన కార్యదర్శి రుద్ర సుధాకర్ కోశాధికారి వనతడుపుల మురళి తదితరులు పాల్గొన్నారు

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు...

జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు...

జగిత్యాల ,వుదయం:

జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం (6వ రోజు) డ్రంక్ అండ్ డ్రైవ్ జీరో టోలరెన్స్ డే పై అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు సంబంధిత పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు ప్రాణనష్టం కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు మద్యం మత్తులో వాహనం నడపడం కేవలం చట్ట విరుద్ధమే కాకుండా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదమని స్పష్టంగా తెలియజేశారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీస్ అధికారులు హెచ్చరించారు ఈ సందర్భంగా బ్రెత్ అనలైజర్లతో వాహ నదారులను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక క్షణం మద్యం మత్తులో చేసిన నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపానికి దారి తీస్తుందని రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణంగా మారుతోందని ప్రజలు స్వచ్ఛందంగా బాధ్యతాయుతంగా ప్రవర్తించి మద్యం సేవించినప్పుడు వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న ఆర్రైవ్ ఆలైవ్ క్యాంపెయిన్ లక్ష్యం ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవ డమేనని తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు ప్రతి ఒక్కరి బాధ్యతాయుత ప్రవర్తనే రోడ్డు ప్రమాదాల నివారణకు మార్గమని తెలియజేశారు

రెండు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జనవరి 18 (వుదయం ప్రతినిధి) రాయికల్ పట్ట ణానికి చెందిన సామల సంజీవ్ జీర్ణ సంబంధిత అనారో గ్యంతో బాధపడుతూ వైద్యం చేసుకొనే ఆర్థిక స్తోమత లేని పరిస్థితుల్లో రాయికల్ మాజీ వైస్ చైర్ పర్సన్ గంధ్ర రమాదేవి అచ్యుతరావు జగిత్యాల నియోజకవర్గ శాసనస భ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి సంజీవ్ అనారోగ్య పరిస్థితి తీసుకెళ్లగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు లక్షల రూపాయల విలువ సీని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు నాయకులు గట్టు సతీష్ క్యాదాసు నాగయ్య ముస్కు నారా యణరెడ్డి అజారి వినోద్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్...

రెండు బైకులు మూడు సెల్ ఫోన్లు 100 గ్రాములు గంజాయి పట్టివేత...

కోరుట్ల జనవరి 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గంజాయి సరఫరా చేస్తున్నారు నా పక్క సమాచారం మేరకు పోలీసులు పనికి నిర్వహించగా అను మానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను రెండు బైకులను పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయిని స్వాధీనపరుచుకున్నారు అందులో కోరుట్ల పట్టణ కాల్వగడ్డ ప్రాంతానికి చెందిన పశువుల మని సాయి (20) అంబేద్కర్ నగర్ కు చెందిన కండ్లే రోహిత్ (20) కోరుట్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన బుయ్య దీపక్ (20) అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి వనతడుపుల మనోజ్ కుమార్ (18) మరో వ్యక్తి పరారీలో ఉన్నారు వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయిని రెండు బైకులలో కోరుట్ల పట్టణ మండల ప్రజలకు అమ్మడానికి వెళ్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్లలోని కల్లూరు రోడ్డు వద్ద సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి సిబ్బందితో తనిఖీ నిర్వహిం చారు ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయిని రెండు బైకులను మూడు సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ గంజాయి అమ్మినా త్రాగిన సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హిస్టరీ సీట్లు తెరిచి పిడిఎఫ్ నమోదు చేస్తామని తెలిపారు అలాగే యువత మత్తు పదార్థా లకు అలవాటు పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవా లని ఇప్పటికే చాలా కేసులో నమోదు చేయడం జరిగిందని ఇలాంటి వారి పట్ల కఠిన వైఖరి అవలంబిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు...

కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు మానుక ప్రవీణ్

కోరుట్ల , (వుదయం ప్రతినిధి)

కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు మానుక ప్రవీణ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు తెలుగువారి ఆరాధ్య దైవం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో మానక ప్రవీణ్ తో పాటు తెలుగుదేశం పార్టీ వివిధ హోదా నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు

నూతన కార్యవర్గాన్ని అభినంధించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల జనవరి 18 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది అధ్యక్షులు గా కోరుకంటి రాము ప్రధాన కార్యదర్శి గా తునికి సదాచారి తోపాటు నూతన కార్యవర్గం ఎన్నికైంది కొత్త కార్యవర్గం స్థానికుల అభినందనలు అందుకోవడం తో పాటు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్లారు కొత్త కార్యవర్గాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభినంధించి శాలువాతో సత్కరించారు అనంతరం అయన మాట్లాడుతూ కులాల్లో ఐక్యతే బలమణి ఇలాంటి బలంతో ఎర్పడిన సంఘాలు మరింత ఉత్సహంతో సంఘ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు

భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు: డి.రాజా

ఖమ్మం: సీపీఐ ప్రస్థానం ఎన్నో త్యాగాలతో మొదలైందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది.

డి.రాజా మాట్లాడుతూ.. ''1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించింది. ఇండియాకు సంపూర్ణ స్వరాజ్యం కావాలని ఆరంభంలోనే సీపీఐ చెప్పింది. 1885లోనే కాంగ్రెస్ పార్టీ ఏర్పడింది. ఆ పార్టీ ఏర్పడి 140 ఏళ్లు గడిచాయి. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్, సీపీఐ కీలకపాత్ర పోషించాయి. స్వాతంత్ర్య సాధన కోసం సీపీఐ శ్రేణులు పోరాటం చేశాయి. ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమీ లేదు. అప్పటి బ్రిటీష్ పాలకులతో ఆర్ఎస్ఎస్ చేతులు కలిపింది.పాలస్తీనాలో మారణహోమం జరుగుతోంది.